

ఆంధ్ర సచిత్ర వారపత్రిక



20-3-81

దివ్యమైన
తెలుపు
డెట్ యొక్క
తెలుపు

క్రొత్త ఫార్ములా
డెట్
డిటర్జెంట్ ఉతికే పౌడర్



పోటీలేని వుతుకు శక్తి, అదనపు నురుగు,
తాజా సువాసన మరియు దివ్యమైన తెలుపు!

DM 17A/8C Tel

ఇప్పుడు మీరు కన్య మీకు కావలసిన రక్షణ ఒక్క కేర్‌ఫ్రీ* మాత్రమే ఇవ్వగలదు

OBM 1766 TEL

కేర్‌ఫ్రీ మిమ్మల్ని దృష్టిలో పెట్టుకొని తయారు చేయబడింది. ఆ 5 రోజుల శానిటరీ రక్షణకోసం ఇది ఆధునికయువతికి చేదోడు.

కేర్‌ఫ్రీ ఒక ప్రత్యేకంగా చెమ్మనుపీల్చు నేప్‌కిన్, ఇది అధికమైన చెమ్మను పీల్చి మీకు ఇబ్బందిలేకుండా చేస్తుంది వాస్తవంగా, కేర్‌ఫ్రీ ఎంతపీల్చగలదంటే ఒకే ఒక నేప్‌కిన్ మీ పూర్తి సమయంలోని ప్రసరణలో సగం దాకా నిలుపుకోగలదు. కాని తాజా భావనకోసం మీరుఎంత తరుచుగా కావాలంటే అంత తరచుగా మార్చుకోండి.

ఒక్క కేర్‌ఫ్రీ మాత్రమే దిగువ భాగము ప్రక్కలా చుట్టూ ఒక ప్లాస్టిక్ షీల్డ్ కలిగియున్నది, ఇది మరకల పట్ల త్రివిధ అడ్డంకిగా పనిచేస్తుంది.

కేర్‌ఫ్రీ తో మీరు హాయియైన భావన పొందగలరు, నెలలో ఇది ఏరోజో మీరు మరిచిపోతారు—చెమ్మ తగలటం ఉలికి పడవేసే ఇబ్బందిలేదు.

కేర్‌ఫ్రీ వాడకానికి తయారుగా వుంటుంది, మార్పుట చాలాసులభం. పారవేయుట చాలా తేలిక. అతి ఆరోగ్యకరమైనదిగూడా.

కేర్‌ఫ్రీ ధరించండి.
ఎల్లప్పుడూ విశ్వాసంతో ఉండండి.



10 మరియు 20 నేప్‌కిన ప్యాక్‌లలో లభిస్తుంది.

Johnson & Johnson

* కేర్‌ఫ్రీ జాన్సన్ & జాన్సన్ యు.ఎస్.ఎ. వారి ట్రేడ్‌మార్క్. © J&J 78

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 - 1972]
శుక్రవారం : 20-3-'81
రౌద్రినామ సం. ఫాల్గుణ శు. పాడ్యమి
సంపుటము 74 : సంచిక 27
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
❖
సంవత్సరం పోస్టేజి చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

ఈ వారం విశేషాలు

ఉత్తరాలు

ముఖచిత్రం

శోభన్‌బాబు ముఖచిత్రం 20—2—81 ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ఈ పత్రికలో సీరియల్స్, కథలూ చాలా బాగున్నాయి.

వేదాల వెంకటరమణాచార్యులు [శ్రీకాకుళం]

* * *

6—2—81 ముఖ చిత్రం సారిక అసలేమీ బాగా లేదు. స్పందన, రాగలహరి చాల ఆసక్తికరంగా ఉన్నాయి. ప్రచురిస్తున్న మీకు మా ధన్యవాదాలు.

కె. గిరిధారి (రూర్‌కెలా)

కథలు

"బాధ్యత" కథ చిన్న పిల్లల మనస్తత్వాన్ని అర్థం చేసుకోలేని తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు "కళ్లు" తెరిపించాలి. చిన్న పిల్లలు వాళ్ల మనో భావాలు వ్యక్తం చేయలేరు. తల్లి దండ్రులు "చేతులు కాలిపోయిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు"గా ప్రవర్తించకూడదు.

వి. చంద్రమవుళి (రామతీర్థం)

* * *

నటి లక్ష్మి ముఖచిత్రం చాలా బాగుంది.అయితే యిందులో కార్టూన్లు చాలా తక్కువ వేశారు. దయచేసి యికనించి కార్టూన్ల సంఖ్య పెంచండి.

ఈ సంచికలోని "బాధ్యత" కథ పెద్దింటి విజయలక్ష్మి గారు రాసింది ఎంతో బాగుంది. ఇందులో పిల్లల పట్ల పెద్దల బాధ్యత గూర్చి రచయిత్రి చాలా బాగా చెప్పారు. అలాగే వడ్లమన్నాటి కుటుంబరావు గారి కథ 'న్యాయంవున్నది'చాలా బాగుంది. నేడు జరుగుతున్న మోసాలను గూర్చి చక్కగా చెప్పారు.

ఎస్. దేవీ ప్రసూన (గుంటూరు)

* * *

ది.13.2.81న వెలువడిన ఆంధ్రపత్రికవీక్లీలో పడిన "బాధ్యత" అన్న కథచదివిచాలాసంతోషించినాను. వాస్తవిక పరిస్థితులు చాలా బాగా రాశారు. అది చదివిన ప్రతీ తల్లీ తండ్రీ వాళ్లవాళ్ల "బుజ్జి" లను జాగ్రత్తగా చూసుకుంటారని ఆశిస్తాను.

టి. మాధవరావు (యేలేశ్వరం)

సీరియల్స్

నటి దీప ముఖ చిత్రంతో 30—1—81 నాటి ఆంధ్ర సచిత్ర వార పత్రిక దేదీప్యమానంగా వెలిగిపోయింది. శాశ్వతం, అజ్ఞాత రచయిత కథలు మాకెంతగానో నచ్చినవి. సీరియల్స్ "రాగలహరి" రమణీయంగానూ, స్పందన సుమధురంగానూ ఉన్నవి. ముచ్చటైన ముఖ చిత్రాలను ప్రచురించడంలో మీకు మీరే సాటి.

కృష్ణలీల, వై. చంద్రశేఖరరెడ్డి (తిరుపతి)

* *

20—2—81న వెలువడిన శోభన్‌బాబు ముఖ చిత్రం చూడ ముచ్చటగా ఉంది. 'స్పందన' సీరియల్ మమ్మల్ని స్పందింపచేస్తూ వుంది. కానీ 'చంపా'కి దెబ్బ మీదదెబ్బ అన్న 'రామం' కారు ఏక్సిడెంట్‌లో మరణించటం తరువాత ఏమి అవుతుందోనని ఆత్రుతతో వచ్చేవారంపత్రికకోసం ఎదురు చూసేలా చేస్తోంది.


కె. పద్మా సుబ్రహ్మణ్యం [కొత్తగూడెం]


అసంతృప్తి


నటి సారిక ముఖ చిత్రంతో వెలువడిన పత్రి, సంతృప్తినివ్వ లేక పోయింది. పేజీలు తక్కువక కార్టూన్లు తక్కువ, కథలు మరీ తక్కువకావడం వల్ల ఒక విధమైన అసంతృప్తి కలిగింది. మన తెలుగు తారలనే కాక ఇతర భాషా తారల చిత్రాలు ముఖ చిత్రాలుగావేస్తున్న సంపాదక వర్గంయొక్క నిష్పక్షపాత బుద్ధి మెచ్చుకో తగ్గది.

యు. యు. ఉరుకుందు (ఎమ్మిగనూరు)

లోకంపోకడ * డోలిమెన్







ఉత్తరాలు

సలహా!

20.2.81 పత్రికలోని ఉత్తరాలు శీర్షికలో ఓ. అరుణ [హైదరాబాద్] గారు ఆదర్శం అనేది క్రియలో లేకపోయినా కనీసం మనసా వాచా ఉండాలన్నారు. ఆహా ఏం సలహా ఇచ్చారండీ! మిగతా కులాలవారు సంఘాలుగా ఏర్పడి మంత్రివర్గములో తమ కులానికి ప్రాతినిధ్యం కావాలని కోరుతూ ఉంటే బ్రాహ్మణులు మాత్రం తమని అవమానపరిచినా నోరెత్తరాదన్న మాట. ఎందుకంటే అది పై కులం కనుక. ప్రతి భారతీయుడికీ తన నిరసన తెలిపే హక్కు ఉంది. రామలక్ష్మిగారు ఏపేండ్లు లయిఎంత వ్రాసినా ఆమె ఉద్దేశ్యం చెప్పే అధికారం ఆమెకు లేదన్నమాటనా!

నాగరాజు [ఆగ్రా]

కథలు

23-1-81 సంచికలో వెలువడిన శాస్త్రి, 'రివేహక్కు' జీవితం కథలు రెండూ చాలా బాగున్నాయి. స్పందన, రాగలహరి సీరియల్స్ చాలా చక్కగా, ఆసక్తిదాయకంగా సాగుతున్నాయి. ఈ సంచికలో ప్రచురించిన కార్టూన్లు చాలా బాగున్నాయి.

దింట్యాల శ్రీనివాసు (గిద్దలూరు)

స్పందన

ఈవారం 6-2-81 స్పందన సీరియల్ చదివిన తరువాత రచయిత్రిగారు వ్రాయకుండా ఉండలేకపోయాను. లోకంలో ఎంతో మంది తల్లిదండ్రులకు ఈ విధంగా జరుగుతున్నటువంటి కష్టాలు కళ్ళకు కట్టినట్లు వ్రాసినారు. వారు వ్రాసినందుకు మీరు సీరియల్ గా ప్రచురిస్తున్నందుకు అభినందించవలసిందే కాని ఈ సీరియల్ చదివిన తరువాత కనీసం ఏ ఒక్కరికైనా తల్లిదండ్రులపైగూర్చి గుండె మీద చేయి వేసుకొని ఆలోచించి వారి తల్లిదండ్రులకు చేయూతనిస్తే చాలు అని ఆశిస్తాను.

జి. భాస్కర్ (విజయవాడ)

కార్టూన్స్

13-2-81 లక్ష్మీ ముఖ చిత్రముతో వెలువడిన మీ (మా) ఆంధ్రప్రభ పత్రిక మా యింటిల్లి పాదిని ఎంతో ఆకట్టుకుంది. కార్టూన్స్ మా కుటుంబ సభ్యులందర్నీ కడుపుబ్బ నవ్విస్తున్నాయంటే నమ్మండి.

ఎం. జగదీశ్ (ఆదిలాబాద్)

జోహార్లు!

నటి లక్ష్మి ముఖ చిత్రంతో వెలువడిన 13.2.81 నాటి ఆంధ్ర సచిత్ర వార పత్రిక ఎంతో ఆకర్షణీయంగా వున్నది. "న్యాయం నవ్వుకుంది" "బాధ్యత" అను కథలు బాగున్నాయి. సామాన్యుని సణుగుడులో వివిధ భారతి పై వ్రాసిన కవితకి నా జోహార్లు.

నందిగామ మణిమోహన్ కృష్ణ (హైదరాబాద్)

ధర్మపథం

జపమాల ప్రయోజనం

బులుసు వెంకటరమణయ్య

భగవద్భక్తులైన వారిలో వైష్ణవులు తులసి పూసల మాలలను, శైవులు రుద్రాక్షమాలలను ధరిస్తూ ఉంటారు. ఆయా మాలలను ధరించిన వారిని దూరం నుంచి చూడగానే వారు వైష్ణవులో, శైవులో తెలిసిపోతుంది. వీర శైవులలో కొందరు మెడలోనే కాకుండా చేతులకూ, చెవులకూ, తలకూ కూడా రుద్రాక్షమాలలను చుట్టుకోవడం కలదు ఈ రీతిని మాలలను ధరించుట వారి ప్రగాఢ భక్తికి నిదర్శనం.

నామ జపానికిగాని, ఇతరాలైన మంత్రాల జపానికిగాని జపమాలలు అవసరమా? అక్కర లేదా? అనే సందేహం ఉండవచ్చును. జపం చెయ్యడానికి తులసిమాలగాని, రుద్రాక్షమాల గాని ఉండవలెననీ, అందువల్లనే దానికి జపమాల అని పేరు వచ్చిందనీ కొందరి అభిప్రాయం కొందరు దీని అవసరంలేకుండానే కొంత కాల పరిమితిని నిర్ణయించుకొని, ఆ సమయంలో జపం చేస్తారు.

అయితే జపానికి మాల అవసరమన్నట్లు తోచదు. సాధారణంగా జపమాలలో నూట ఎనిమిది పూసలు ఉంటాయి. ఆ పూసలను వ్రేళ్ళతో తిప్పుతూ వుంటే, అవన్నీపూర్తయే సరికి ఒక ఆవృత్తి అవుతుంది ఇలా జపమాలను త్రిప్పుతూ ఉన్నప్పుడు ధ్యానం జపం మీద కాక లెక్క మీదనే ఉంటుంది. నూట ఎనిమిది పర్యాయాల జపం ఎప్పట్లో పూర్తి అవుతుందా? అనే ఆలోచన మాత్రం ఉంటుంది. జపం మీద ధ్యానం ఉండదు.

జపమాలలేకుండా, కొంత కాలనియమంతో జపం చేస్తే మనస్సు ఇతరత్రా పోవడానికి అవకాశం వుండదు. అందువల్ల జపమాలను విడిచిపెట్టి చేసే జపం మేలైనదనీ, జపమాలలు కొంతవరకూ జపానికి వ్యతిరేకమైనవనీ కొందరి అభిప్రాయం. వరల్డ్ టీచర్ ట్రస్ట్ అధినేతలు మాష్టర్ గారు ఈ విధంగానే అభిప్రాయ పడుతున్నారు.

జపమాలను ఉపయోగించి జపం చేయడం తప్పా? అంటే— తప్పని చెప్పలేము. దానిని ఉపయోగించేటప్పుడు మాలలో పూసలను త్రిప్పడం మీద దృష్టి ఉంచకుండా జపం మీదనే మనస్సును లగ్నంచేసి ఉంచాలి. అలా చెయ్యలేనప్పుడు దానిని దూరంగా ఉంచడం శ్రేయస్కరం.

ఇవి ఆత్మ తృప్తికోసం ఉపయోగిస్తాయి. మాలలు ధరించిన వారు ఉత్తమ భక్తులని ఇతరులు గ్రహించడానికిన్నీ పనికి వస్తాయి.

కొన్ని విధములైన జపమాలలు ధరించడం వల్ల దేహానికి ఆరోగ్యంగా వుంటుందని చెప్పడమున్నూ కలదు.

అయితే జపం చేసేవారికి తప్పక జపమాలలు ఉండాలని అనుకోనక్కరలేదు.

పదేళ్ళుగా చదువుతున్నా...!

పదేళ్ల నుంచీ సిన్సియర్‌గా చదువుతున్న పాఠకుడను. ఆంధ్రపత్రికలో ప్రచురించే కథలు చాలా సిన్సియర్‌గా, మంచి మార్గాలను ప్రబోధించేవిగా ఉంటున్నాయి. 22వ సంచికలో ప్రచురించిన కథలు "మనవడ్ ప్రభుత్వం" కథ బాగున్నది. రచయితకి కంగ్రాట్స్. అయితే పత్రిక ముద్రణలో మార్పులు తీసికొని రావల్సిన సమయమిదని నా అభిప్రాయము. ఏమంటారు ?

హవల్దార్ మోహనహరి [వెంకటాపురము]

సామాన్యుని సణుగుడు

ఎంతో కాలానికి ఈ వారం పత్రికలో నటి లక్ష్మి ముఖచిత్రం చూసి ఆనందించాం. సామాన్యుని సణుగుడులో ఆకాశవాణి పై వీరాజీగారి కవిత గొప్ప సందేశాత్మకంగా వుంది. ప్రతి రోజూ వివిధ భారతి వింటున్నప్పుడల్లా ఆ కవితజ్ఞాపకం వచ్చి మా ఇంటిల్లిపాదీ నవ్వుకుంటున్నాం.

మోటమర్రి బేబీ కళ్యాణి, వారి కుటుంబ సభ్యులు (బెండమూర్లంక)

వెతుక్కోవాలి !


నటుడు శోభన్‌బాబు ముఖచిత్రంతో వెలువడిన 20—2—81 నాటి ఆంధ్రపత్రిక కన్నుల పండువుగా ఉంది. ఈ వారం అందించిన కథల్లో వెతుక్కోవాలి కథ వాస్తవానికి చాల దగ్గరగా ఉన్నందున నన్ను విశేషంగా ఆకర్షించింది. కథను ఒక నూతన తరహాలో అందించాలని రచయిత్రి పడ్డ తపన, కృషి గర్వించతగ్గది. చెక్రి,మణితోడు దొంగలు సునందను ఆటకాయించి సునంద దగ్గర వున్న హేండ్‌బ్యాగ్ దొంగిలించి కడుపు నింపుకోవాలని చూశారు. కాని వారి బలహీనతలను సునందకు విన్నవించుకోవడం, అదివిని సునంద జాలిపడడం చాల బాగుంది. గొప్పచదువులు చదివి ప్రయోజనం లేకుండా ఇలా చేస్తూ జీవనం గడుపుతున్నవారు యింకా ఈ సమాజంలో ఎందరున్నారు ? నిజం చెప్పాలంటే ఈ కథ చదువుతుంటే నా ఎదుటే జరుగుతుందన్నట్లు అనిపించింది. కథలో కొత్తదనం అందించి ఎంతో రిలీఫ్ కల్పించారు.

కందిగట్ల ప్రభాకర్ [జనగామ]

మెచ్చుతునక !

శాంతిగారి 'వెతుక్కోవాలి' కథ చాల బావుంది. ఇట్లాంటి మెచ్చుతునకలను ప్రతివారం [కనీసం ఒక్కటైనా] ప్రచురించి పాఠకులను ఇంకా సంతోషసాగరంలో ముంచ గలరని ఆశిస్తున్నా.

పేరాడ బృందావనం [బంపేడ్‌పూర్]





ఆర్. జి. పి. పెదతిప్పసముద్రం

మీరు ప్రేమించి పెళ్ళిచేసుకున్నారటగా ? మరి మీరెప్పుడూ మనస్పర్థలకు లోనై విడిపోలేదా !

ఇది జీవితం. సినిమా కథకాదు. విడిపోడాలూ ఒకొక్కళ్ళూ కొక్కపిల్లని పెంచి చాలెంజీలు చేసుకోడాలూ జరగడానికి ! ప్రేమించి పెళ్లి చేసుకున్నా పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకున్నా ఇద్దరువ్యక్తులు కలిసి జీవితాంతం జీవించాలంటే శ్రమపడాలి ! ఏ రోజుకారోజు కొత్తగా బ్రతక్కలగాలి, ఒకరి కోరికల నొకరు మన్నించుకుంటూ ఒకరిపై ఒకరు బలమైన విశ్వాసాన్ని పెంచుకుంటూ, ఒకర్నొకరు మనిషిగా గౌరవించుకుంటూ బ్రతక్కలగాలి. అప్పుడే వివాహాలు కొంచెం సుఖంగా సాగుతాయి. నేనొక్కపూట మీరొపూట వంటకాదు కావలసింది. నేనీపూట యిదే చేశాను అంటే అదే నాకూ చాలు ! అనుకునేదే పెళ్లి. వీపు పగలేస్తా కొబ్బరి పచ్చడేది! అనేది బానిసత్వం. అలాంటి చోట ఆడది కొబ్బరి పచ్చడి చేసి పడేస్తుందేమోగాని, భర్తని గౌరవించ లేదు.

ఎమ్. ఎస్ ఎల్ – బేతంచెర్ల

ఆడవారి మాటలకు అర్థాలువేరులే అంటారు. మగవారి మాటలకు ?

అర్థాలు లేవులే అనేకదా !

తెరమీద నటీనటులకు, రంగస్థల నటీనటులకు తేడా ఏమిటి ?

తెరమీద వరిది తెలుస్తుంది ప్రేక్షకుల రియాక్షన్. రంగస్థల నటులకు అప్పుడే అక్కడే— తమ సత్తా తెలిసిపోతుంది.

ఎమ్. వి. ఆర్. – సికింద్రాబాద్

మీ ఇంటి పేర్ర కె. అంటే?

అయ్యో ఇంకా తెలియలేదా? 'కె' అంటే కథా చౌర్యం! [పునరి పునలోనూట మంచి లేని కూచి అనుకోండి పోనీ]

ఎస్. ఎస్ ఎస్ – ఆదోని

సూర్యోదయం మొదలు సూర్యాస్తమయం వరకూ రాజకీయాలు తప్ప ప్రజల కష్టసుఖాల చూడని నేటి మంత్రులపై మీరేదైనా నవల రాయకూడదా?

అందగాడు లాంటి చక్కని నవల రాస్తున్న మాదిరెడ్డి సులోచన ఒక్కర్తే రాజకీయాలను సాంఘిక జీవితాన్ని ముడిపెట్టి అద్దంలో లాగా చూపెట్టకలదు. నేనుకాదు.

పి. ఎస్ బి – హైదరాబాదు

సృష్టిలో తీయనిది ఏది? అని ప్రశ్నిస్తే నేటి కుర్రకారు సున్నుండలు, లడ్డూలు అనిచెప్తున్నారు. ఇదేంబుద్ధి ?

ఇంకా నయం—కొన్నాళ్ళపోతే వాటిపేర్లు చెప్పరు. తీపిముఖం తెలియనితరం వస్తూ ఉన్నది !

జి. ఎల్ బి. - ఖర్గపూర్

అక్కయ్యగారూ నాకు కోపంఎక్కువ. తగ్గడానికి ఏదైనా చిట్కా చెప్పండి ?

చిట్కాలు చెప్పడానికి సులభమేగాని ఆచరణలో పెట్టడమే కాస్త కష్టం.నాకు చచ్చేకోపం వచ్చినా ఎవరిమీద ? ఎందుకు ? అవతల వ్యక్తికి మనం అంత ప్రాముఖ్యం యిచ్చి మండిపడాలా అని లోపల్లోపలే ఆలోచించుకుంటూ, లెక్కపెడతాను. తిట్టుకున్నవాళ్లని చూసి నవ్వేసి వూరుకుంటాను ! కోపమైనా తాపమైనా సమఉజ్జీల మీద చెలరేగాలిగాని మనని చూసి అసూయపడే అమాయకుల మీద చెలరేగడం శుద్ధదండుగ.

కె. ఆర్. కె హైద్రాబాదు

...ఇప్పుడు నేను స్వతంత్రుణ్ని. కాని నాకు తెలిసినంత వరకు విడోలెవరూ లేరు. . నా ఎడ్రెసిచ్చాను

మీ అభ్యుదయ భావనా పటిమ ప్రస్ఫుటంగా వ్యక్తం అవుతోంది సోదారా, మీ కోరికలో!కాని ఒక్కటే చిక్కు! విడో లెక్కడ అంటూవిలా వెతకగలవు. ఒరే దీన్నెప్పుడు చేసుకుంటావురా అనినో మేనమామ అడిగితే 'ముండ. విడో కాని' అన్నాట్ట వెనకటికి వో పెద్ద మనిషి. అలా మటుకు తయారు కాకండి. అదొక్కటే నేను కోరేది. వివాహం వ్యక్తిగతమైన విషయం మీ అభిరుచులకు తగ్గ ప్రయత్నాలు మీరు చేసుకోవాలి.

కె. జి హెచ్ ఎల్ – కుప్ప

ఈ ప్రపంచంలో రెక్కలుకల సుందర వస్తువేది ?

మనస్సు.

వాసు; ప్రసాద్. అండలూరు

మేరేజి ఈజు ఎ లైసెన్సుడు ప్రొస్టిట్యూషన్ అని సెలవిచ్చారొక మహాను భావుడు. కామెంట్ ప్లీజ్, ప్రస్తుత వివాహ వ్యవస పై మీ అభిప్రాయం?

బహుశా తమ స్వీయానుభూతిని అలా ఉవాచగా సెలవిచ్చివుంటారా మహానుభావుడు. ఒక్క సెక్సు కోసమే అయితే పెళ్లే చేసుకోనక్కర లేదు. వైవాహిక బంధం ఈ నాడైనా ఏ నాడైనా— బాధ్యత గల బంధం అని నమ్ముతాను నేను.

పి ఆర్. ఎస్. ఖమ్మం

చాలామంది ఆడవాళ్ళు (అగ్రకులస్థులలో అధిక శాతం) ఫాషన్ కోసం వ్యభిచారం చేస్తుంటారు?

అలాగా? ఎలా తీశారో ఈ లెక్కలు? చూడండి. కులాల ప్రసక్తి ఎత్తకండి. సినిమాలు చూసి ఆడవారిని అంచనా వేయకండి. బ్రాహ్మణ స్త్రీల పై ఎందుకింత ద్వేషం మీకు? వ్యభిచారానికి వ్యభిచారికీ కూడా కులం లేదు? మతం లేదు, వ్యాపారం తప్ప.

సిహెచ్. వి. పోడూరు

స్వంత సోదరిని ఎక్కడి కేనా తీసుకెళ్లాలంటే చికాకు. తన స్నేహితుడి చెల్లెల్ని ఎక్కడికైనాసరే సంతోషంగా తీసుకు వెళ్ల కలడు. ఎందుచేతనంటారు ?

స్నేహితుని చెల్లెల్ని గర్ల్ ఫ్రెండు అనుకుంటారని సంతోషం. స్వంత చెల్లెల్ని వెంట బెట్టుకెడితే థ్రిల్ లేదు— బాధ్యత తప్ప. ఎవడేనా టీజ్ చేస్తే తన్నాలి. ఎందుకొచ్చిన గొడవ అని విసుక్కుని వదుల్చుకుంటారంతే.

వై. వి. జి. ఆర్ – కోటనందూరు

పెండ్లయి నాలుగేళ్లయింది. సంసార సుఖం లేదు వారికి. పోనీ పరస్త్రీ సంబంధం లేదు ఏంచేయాలి?

మంచి వైద్యుని సంప్రదించండి. ఉభయులూ ఏ ఒక్కరో కాదు.



ఉత్తమమైన పౌడర్లు ఖరీదైనవి
మరియు చౌక పౌడర్లు తేలిక రకాలు

కాని
స్వస్తిక్ ఉతికే పౌడర్
అన్నిటికన్నా విభిన్నమైనది



2 కిలోలు,
1 కిలో,
500 గ్రాములు
మరియు
200 గ్రాములు
క్రొత్త పోలిప్యాక్ లో

స్వస్తిక్ ఉతికే పౌడర్ అన్నిటికన్నా విభిన్నమైనది ఎందుకంటే దీనిలో మితవ్యయము ఉత్తమము అపురూపముగా కలిసినవి. అంటే ఇది చౌక మరియు ఉత్తమమైనది!

నీలి
స్వస్తిక్
డిటర్జెంట్ ఉతికే పౌడర్

Shilpi-DM 24/80 Tel



"రవి ఆ నిమ్మచెట్టుని చంపకురా, పెద్దదై కాయలు కాస్తుంది.

నీకు ఇష్టమయితే దానికో చెంబుడు నీళ్ళు తీసుకువెళ్ళి పోయి, కాని అలా ఆకులు కొమ్మలు పీకి పెట్టకురా" అని అమ్మ లోపల్నించి కేక లేస్తోంది తమ్ముడ్ని.

ఆ మాటలు విన్న బామ్మ "ఆఁ అది పెరిగింది, నిమ్మకాయలు కాస్తుంది, మనం తిన్నాంలే. వెధవముళ్లచెట్టు ఇల్లంత ముళ్ళు. పీకిపడేస్తే పోతుంది" అని సణుగుకొంటోంది. బామ్మ సణుగుడు, అమ్మ మాటలు విన్న నాకు నవ్వు ఆగలేదు.

ఇది జరిగిన వారం రోజులకు ఒక వింత కనిపించింది మా ఇంట్లో. ప్రొద్దున్నేలేచి వెంకటేశ్వర సుప్రభాతమ్ పారాయణ చేసే మా బామ్మ పెరట్లో కూర్చుని నిమ్మచెట్టు చుట్టూ గడ్డి, కలుపుమొక్కలు పీకి చక్కగా కుదురు తవ్వి, పనిమనిషిని పిలిచి పేడ తీసుకువచ్చి చెట్టుకు వెయ్యమని చెప్తోంది. ఆరోజు 'వెధవసంత, వెధవముళ్ళ డొంక' అని తిట్టిన బామ్మేనా అనిపించింది. నేను కూడ బామ్మ ప్రక్కన వెళ్ళి కూచుని సహాయం చేస్తు బామ్మని అడిగేను— "ఇదేమిటి బామ్మా ప్రొద్దున్నే ఈ మొక్కకి సేవ చేస్తున్నావు. మొన్న ఎప్పుడో ముళ్ళ డొంక అని సణుగుతుంటె విన్నా" అనేసరికి—

బామ్మ నవ్వుతు చెప్పింది— "ఒసేయ్ అమ్మడు! నిన్న నేను, మీ అమ్మ బజారు కెళ్ళామా? పోని నిమ్మకాయ పులిహోర చేసి చాలా రోజులయ్యింది కదా! వేడి అది చేసిన ఒక నిమ్మకాయ ఉంటుంది అని నిమ్మకాయ ఖరీదు ఎంత అని అడిగేనే పిల్లా! అంతేనే! కొట్టువాడు "రూపాయకు మూడు" అన్నాడు "నాలుగు ఇస్తావా అబ్బి?" అని అడిగా, ఓ డజను తీసుకుందామని.

"చాల్లేవమ్మా, కొంటెకొను లేకపోతేలేదు. పోనికదా అని రూపాయకు మూడు చెప్పాను. అర్ధరూపాయి ఒకొక్కటి. తెలిసిందా? వెళు వెళ్ళు" అని తరిమేసాడే ముష్టిదాన్ని తరిమేసి నట్లు. మీ అమ్మే మంచిదనిపించింది వాడి ముందు. కొనబుద్ది వేయక నెత్తిన చెంగు వేసుకొనిఇంటికి వచ్చేసాం. పోనీఇప్పుడు కాపోతే రేపు మీరైనా తింటారని, మీకాలం వచ్చేసరికి నిమ్మకాయ రూపాయికే అమ్ముతారో, మూడు రూపాయలకే అమ్ముతారో అంతా కలికాలం" అంటూ బామ్మ లేచి పళ్ళు తోముకొని సుప్రభాతమ్, విష్ణు సహస్రనామ పారాయణం చేయడానికి కూర్చుంది.

అమ్మకన్న ఎక్కువ ఓపిగ్గా నిమ్మచెట్టుకు సేవ చేసింది బామ్మ. బామ్మ సంరక్షణలో, పెంపకంలో నిమ్మచెట్టు చిగురులు వేసి రెమ్మలువేసి కొమ్మలు పెరిగి పెద్దదయ్యింది. అమ్మ, బామ్మ రేడియో పెట్టి వ్యవసాయం గురించి, అమ్మ పుస్తకాల్లో చదివిన పరిజ్ఞానంతో ఎరువులు అవి తెప్పించి వాడింది. నిమ్మచెట్టు పెద్దదవుతు ఉంటే మా కిచెన్ గార్డెన్ కూడ విస్తారమయ్యింది. నిమ్మచెట్టుకు కొంచెం దూరంలో ఆకు

కూరలు ముళ్ళతోటకూర, గోంగూర, మెంతి కూర, బచ్చలి, విఢమన్నైపు వంగ, బెండ మొక్కలు నాన్నగారు ఆయనకి ఇష్టమైన చక్రకేళి, అరటిపళ్ళ పిలకలు తెచ్చి పాతేరు చెల్లాయి సన్నజాజి, మరువం, మల్లిమొక్కలు తెచ్చింది వాళ్ళ స్నేహితురాళ్ల ఇంటి నుంచి. అమ్మ బంతి, చామంతి, కనకాంబరం మొక్కలు వేసుకుంది. బామ్మ పూజకి పనికి వచ్చే మందార, గన్నేరు, నందివర్ధనం మొక్కలు వేసింది. ఎన్నేళ్ళనుంచో రాళ్ళు చెత్త చెదారంతో నిండి అడవిలా ఉన్న పెరడు నిమ్మచెట్టు తేవడంతో నందన వనంలా తయారయ్యింది. అప్పుడే పుట్టిన చంటిపాప కిలకిలా నవ్వుతూ, తప్పటడుగులు వేస్తూ ముద్దు ముద్దు తియ్యని మాట లాడుతు, గెంతులువేస్తూ తిరుగుతున్నట్లే పెరటితోట మా అందరి సంరక్షణలో చిన్న పాపాయి పెరుగుతున్నట్లు పెరుగుతోంది. ఆ తీయని అనుభూతి, ఆనందం చెప్పనలవి కాదు. ఎవరు వేసుకున్న మొక్కలకు వాళ్ళే

అత్తగారు_నిమ్మచెట్టు

నీళ్ళుపోసి చకచక పెరుగుతున్న తోటనుచూసి ఆనందించేవాళ్లం. ఒకరు కలుపు తీస్తే ఇంకొకరం నీళ్లు పోసేవాళ్ళం. ఎండాకాలం త్రాగడానికే కొళాయిల్లో నీళ్ళు దొరకడం కష్టంగా ఉండేది. ఆ రోజుల్లో కూడ పక్కింటివాళ్ళ నూతిలోంచి నీళ్ళు తోడితెచ్చి మొక్కలకు పోసేవాళ్ళం. నాన్నకి అమ్మవోరు తగ్గింది. నవనవలాడుతున్న కూరలు పెరటి తోట మంచి కోసి వండేది. ఆ కమ్మని కూరలు తింటూ ఉంటే దివ్యానుభూతి కలిగేది. కాకర, దోస, గుమ్మడి, ఆనప, చిక్కుడు పాదులు కూడ వేసాం. రెండేళ్ళు నిండి మూడేళ్ళు వచ్చేయి, మా తోటకి నిమ్మచెట్టు బాగా చిగురించి పూత పట్టింది. మొట్టమొదటిసారి నిమ్మచెట్టుమీద పువ్వు చూడంగానే అందరం ఒక్కక్కరంవెళ్ళి తిలకించేము. అమ్మ, బామ్మ దాన్ని చూసు కలలు కంటూ నిలబడే నిద్రపోతున్నారు.

ఇన్నికాయలు కాస్తే ఈ నిమ్మకాయలన్ని ఏం చెయ్యాలి? ఎవరెవరికి [illegible]? ఎన్నెని ఇయ్యాలి [illegible] సగం [illegible] చిన్న చిన్న పిందెలు [illegible] పెరగని పిందెల్నిగాని [illegible] పిసిగిపోయారు. నాన్న వెళ్ళి [illegible] మందు తెచ్చి మొక్క [illegible] చిన్న పిందెలు [illegible] సైజులోకి వచ్చాయి [illegible] కొన్నాళ్ళు ఉండాలని [illegible] నిమ్మకాయ సైజు దాటి నారింజకాయ సైజులోకి వచ్చేయి. మళ్ళీ [illegible] ఇంకా చేదు [illegible]! నారింజకాయ పెద్ద దబ్బకాయంత [illegible] అది [illegible] బామ్మ, అమ్మకి ప్రాణం [illegible] బాధపడ్డారు [illegible] నరికించి [illegible] పోసింది. బామ్మ చేతులో [illegible] 'నిమ్మచెట్టు' [illegible] అని [illegible] నిమ్మచెట్టు వల్ల దెబ్బలు [illegible]

[illegible] నాన్నగారి [illegible] సంవత్సరం [illegible] నా ఎవ్వరి ప్రమేయం లేకుండా కాలంతో పాటు నిమ్మకాయలు పెరిగి పెరిగి చిన్న సైజు గుమ్మడికాయలంత [illegible] నవంబరు [illegible] వచ్చేసరికి [illegible] రంగుమారి [illegible] వచ్చేయి. చెట్టునిండా [illegible] బంగారు రంగు [illegible] చూడముచ్చటగా, [illegible] జంటలు జంటలుగా [illegible] బరువుకి చెట్టు [illegible] అమ్మ ఈసారి [illegible] చూసింది. ఎర్రటి [illegible] ఆ పండుని చూసేక అమ్మ సంతోషం చెప్పనలవికాదు. ఆ పండు [illegible] అత్తగారి కోరిక తీరనే లేదని అమ్మ బజారులో రెండు నిమ్మకాయలు తెచ్చి పాతింది. మరి ఈసారి [illegible] అవుతాయో, దబ్బకాయలే అవుతాయో లేక బామ్మ కోరుకున్నట్లు నిమ్మకాయలే కాస్తాయో! ఏది ఏమయితేనేం [illegible] పెరటి తోట వెలిసింది, అత్తగారి నిమ్మకాయల బేరంతో.

పొడుగాటి మీసాల ఆసామీ!

రాత్రివేళ బస్సులో దూర ప్రయాణంలో
నెమ్మదిగా వచ్చి, నా సరసనే కూర్చున్నాడొక
లావుపాటి, పొడుగాటి మీసాల ఆసామీ.
మా మధ్య కొంత పరిచయం పెరిగాక, నేను తవ
ఒకే ఒక అభిమాన రచయితనని అదేపనిగా
పొగడ్త కొనసాగించాడా సహ యాత్రికుడు.
ఇంకా "నా వంటి మహా మహనీయ కవి మరి
ఏ భూతో న భవిష్యతి" అంటూ
ఆకాశానికే ఎత్తివేశాడా కవితాభిమాని.
ఆ ఘన ప్రశంస నాకే కొంత ఆశ్చర్యం కలిగించింది!
అయినా "అవునేమో! అతవి అంచనా ఒకవేళ
నిజమేమో!" అనుకుని నా బుజాలు నేనే
తడిమి చూసుకుని ఆవలించాను.
అంతలోనే ఆగిన బస్సు దిగి తొందర తొందరగా
తన దారిన తాను తరలి పోయాడా సారస్వత మిత్రుడు.
అదే నిమిషంలో నాకేదో అనుమానం కలిగి,
లాల్చీ జేబు తడిమి చూసుకున్నాను.
చిల్లరతో, చిన్న పెద్ద నోట్లతో బరువయిన
నా పర్సు కొట్టేశాడా లావుపాటి,
పొడుగాటి మీసాల ఆసామీ!

— పి. గణపతిశాస్త్రి

"మమ్మీ, ఈ దురద, మంటను ఎలాగైనా ఆపవూ!"



(గత సంచిక తరువాయి)

"ఇంక తెలుగు పుస్తకాలు లేవు నాదగ్గర. అన్నీ ఇంగ్లీషువే వున్నాయి. నిజం చెప్పాలంటే ఇంగ్లీషు పుస్తకాల్లో అయితే ఆయన ఇచ్చిన ఉపన్యాసాలు యధాతధంగా వుంటాయి. కొన్ని కృష్ణాజీ వ్రాశారు కూడా! తెలుగులో అయితే అది అనువాదమే కదా?" అన్నాడు చరణ్, చదివి ఇచ్చిన పుస్తకాలు అందుకుంటూ గీతికతో.

"ఏం చెయ్యమంటారు? నాకేమో ఇంగ్లీషు తొందరగా చదవడం రాదాయె — వస్తే ఆ పుస్తకాలన్నీ చదివెయ్యాలనేవుంది. పోనీ...మీకభ్యంతరం లేకపోతే – మీరు చదివి ఆ సారాంశం నాకు చెబుతూ వుంటారా? నేను ఏదో ఒక సమయంలో తీరిక చేసుకుని వస్తాను–వినడానికి" అంది గీతిక

"ఓ తప్పకుండా" ఉత్సాహంగా అన్నాడు చరణ్.

కృష్ణాజీ ఫిలాసఫీ చదువుతున్న కొద్దీ — ఇంకా చదవాలనే జిజ్ఞాస కలుగుతోంది అతడిలో

ఆ చదివింది ఇతర్లకు చెప్పాలనీ, చర్చించాలనీ వుంది — చాలారోజులుగా. జీవితంలో ఏదో పోగొట్టుకున్న వారు తప్ప వేదాంతం జోలికి ఎవరూ పోరేమో! ఈ రోజులట్లా వున్నాయి. మనిషికి కావలసినవి దొరుకుతున్నంతకాలం దేన్నిగురించీ ఆలోచించడు. ఏ ఒక్కటైనా దూరమైతే అప్పుడు అతడి కళ్ళు తెరుచుకుంటాయి.

"ఈసారి ఆయన ఇచ్చిన ఉపన్యాసాల టేపులుగానీ, రికార్డులు గానీ దొరుకుతాయేమో ప్రయత్నిస్తాను" అన్నాడు చరణ్.

"వీలుంటే నాకు కృష్ణాజీని ఒకసారి చూడాలని వుంది" అంది గీతిక.

"ఆయన ప్రతి సంవత్సరం మూడు నెలలు ఇండియాలోనే వుంటారు. ఒకటి రెండు వారాలు మద్రాసులో వుంటారు. లేదా మన ఆంధ్రప్రదేశ్‌లోనే ఋషీవాలీలో దాదాపు నెల వుంటారు. అప్పుడు ఆయన ఇచ్చే టాకులకి కొన్నిటికి నేనెటూ వెళ్ళామనే అనుకుంటున్నాను. మీ కభ్యంతరం లేకపోతే నాతో రావచ్చు. అసలు మీరు ఇల్లు కదలకుండా ఒకే ప్రదేశంలో వుండడం మనసుకి కూడా అంత మంచిది కాదు. అప్పుడప్పుడూ ఈ నాలుగు గోడలు వదిలి బయటి ప్రపంచాన్ని చూస్తుం

సీరియల్

రాగలహరి

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

డాలి" అన్నాక అతి చనువు తీసుకున్నావా అనుకున్నాడు చరణ్.

గీతిక మాత్రం అదేదీ గమనించకుండానే "మీరు చెప్పింది నిజం. ప్రయత్నించి చూస్తాను. బహుశా మా వాళ్ళు ఒప్పుకోరేమో..." అంది వెర్రిగా నవ్వుతూ.

29

రత్నమ్మ చంద్రికను వెంట బెట్టుకుని వచ్చేసింది, మూడో నెల రాంగానే పిల్లల్ని సాకడం అలవాటయిన గీతిక వంతే అయింది, చంద్రిక కొడుకుని చూసుకోవడం కూడా! క్షణం తీరిక వుండడం లేదు. ఆ పిల్లవాణ్ణి ఎత్తుకున్నప్పుడల్లా గీతికకి, గత స్మృతులు గుర్తుకొచ్చి బాధ కలిగేవి. అన్నీ సవ్యంగా జరిగుంటే... ఈ పిల్లవాడు తన పిల్లవాడు అయ్యేవాడుగదా అనిపించి, మనసులో ఏ మూలో ఈర్ష్యాసూయలు పైకి లేవబోయేవి. కాని కృష్ణజీ పుస్తకాలని, వాటి సారాంశాన్ని గుర్తుచేసుకుంటూ వాటి నణచివేసి, అందర్నీ ప్రేమించడం నేర్చుకోవాలి అనుకునేది గట్టిగా. ఆ పిల్లవాడికి నీళ్ళు పోసేటప్పుడూ, నిద్రపుచ్చేటప్పుడూ శ్రుతి, శ్రుతితోబాటు ఇప్పుడు కృతి గూడా వచ్చి శ్రద్ధగా చూస్తూ కూచునేవారు. మళ్ళీ అదే పాట— 'కస్తూరి రంగ రంగా' పాడేది గీతిక పిల్లవాణ్ణి నిద్రబుచ్చడానికి.

శ్రుతికి తన తల్లిపోయిన కొత్తలో తండ్రి అదో మాదిరిగా వుండడం, కృతి పసి పాపాయిగా ఏడవడం, తను ఓదార్చడం అన్నీ గుర్తుకొచ్చేవి ఇప్పుడు కృతి శ్రుతితో కలిసి స్కూలుకి వెళ్తోంది. కృతిని చక్కగా రెడీ చేసి, తన వెంట స్కూలుకి తీసుకువెళ్తోంది శ్రుతి. తండ్రి కూడా అన్నిట్లో వెంటే వుంటున్నాడు. శ్రుతి కిప్పుడు ఆనందంగా వుంది. గీతికకి ఇప్పుడు చరణ్‌ని కలవడానికీ, చర్చలకీ అవకాశం ఉండడంలేదు. టైమూ లేదు. అదీగాక రత్నమ్మ ఏమంటుందోననే సంకోచం వుండనే వుంది. పశ్చాత్తాపంలాంటిది కలిగినప్పుడు అనుకుంది గానీ రత్నమ్మ గీతికకి సంబంధం చూసి పెళ్ళి చెయ్యాలని, ఇప్పుడు మాత్రం అసలా ఆలోచనే రావడం లేదు ఆవిడకి! ఆ సంగతి ఆలోచించే టైమూలేదు— ఆవిడకి. చంద్రిక వూరునించి ఈ ఊళ్ళో కాలు పెట్టగానే అన్నీ మర్చిపోయింది. తన అవసరాలు— గీతిక చెయ్యాల్సిన పనులు మాత్రమే గుర్తున్నాయి ఆవిడకి! అందుకే ఎప్పుడన్నా ఒక్క పది నిమిషాలు దొరికి గీతిక—చరణ్‌తో మాట్లాడడానికి వెళితే— వచ్చాక ఎగా దిగా చూసేది గీతికని ! అది అంత పట్టించుకోవడం మానేసింది— గీతిక కొన్నాళ్ళకి.

ఒకరోజు శ్రుతి వస్తూవుంటే, చరణ్ ఒక చీటీ రాసి గీతికకి పంపించాడు. శ్రుతి వచ్చింది. అప్పుడు గీతిక పిల్లవాడికి నీళ్ళు పోస్తోంది.

"ఆంటీ నాన్న ఈ చీటీ నీకిమ్మన్నారు."

"చీటీనా...?" అని అరక్షణం దానివైపు చూసి "వుండు తరువాత తీసుకుంటాను." అంది గీతిక.

లోపలికివచ్చి పౌడరు వేసి, సాంబ్రాణీ వేసి బట్టలు వేసి, పిల్లవాణ్ణి వుయ్యాల్లో పడుకోబెట్టి వూపుతూ "ఏది చీటీ శ్రుతీ" అంది గీతిక. శ్రుతి చీటీ ఇచ్చింది.

"ఏమిటే ఆ కాగితం ?" రత్నమ్మ అప్పుడే లోపలికి వస్తూ అడిగింది.

"చీటీ...నాన్న – ఆంటీకి ఇవ్వమన్నారు" శ్రుతి చెప్పింది.

"ఏమిటీ? చీటీ ఏమిటి ? మీ నాన్న ఇవ్వమనడం ఏమిటి ? అయినా పెళ్ళికాని పిల్లకి ఈ చీటీలు పంపడం ఏమిటి ? ఈ రాయబారాలేమిటి?" స్థాయి పెంచి అరిచింది రత్నమ్మ. శ్రుతి బిత్తరపోయింది.


"ఏమిటమ్మా ! రాయబారాలేమిటి? నా గురించి నువ్వేమనుకుంటున్నావు?" రోషంగా అడిగింది గీతిక.

"అనుకోవడానికి ఏముంది ? వ్యవహారం శ్రుతి మించి రాగాన పడుతోంది. లేకపోతే ఈ ప్రేమలేఖ లేమిటి?"

"అమ్మా ! ఇది ప్రేమలేఖ కాదమ్మా! నీకెట్లా చెబితే అర్థమవుతుంది ?"

"నువ్వేమీ నాకు చెప్పక్కర్లేదే, అవతల మేము కాళ్ళరిగిపోయేటట్టు తిరుగుతున్నాం

జరిగినకథ—14 : ఆదర్శ దాంపత్య జీవితం సాగిస్తున్న చరణ్, పల్లవిలకు పుట్టిన పాపకు 'శ్రుతి' అని పేరు పెట్టుకొంటారు. పల్లవి మళ్ళీ గర్భవతి అవుతుంది. పాపను కన్న పల్లవి ప్రాణం పోవడంతో చరణ్ పిచ్చివాడవుతాడు. పల్లవి మరణానికి కృతే కారణంగా భావించిన చరణ్, ఆపాప ప్రసక్తి వస్తేనే మండిపడుతుంటాడు. శ్రుతి తన పనులు తాను చేసుకోవటమే గాక పాప పనులన్నీ తనే చేస్తుంటుంది. తమ ఎదురింట్లోకి క్రొత్తగా వచ్చిన గీతికతో పరిచయం పెంచుకొంటుంది శ్రుతి. గీతికను ఆమె సవతితల్లి చాలా హీనంగా చూస్తుంటుంది గీతిక మేనమామ సంజయ్‌తో ఆమె సంసార జీవితానికి పనికిరాదని లేనిపోని అభాండాలు చెప్పి తనకూతురు చంద్రిక సంజయ్‌ల వివాహానికి ముహూర్తం పెట్టిస్తుంది రత్నమ్మ. ఏదో ఓ సంబంధం చూసి గీతికకి ముడిపెట్టాలని చూస్తున్న రత్నమ్మ ఓనాడు వేదాంతంగారితో గీతికని చరణ్ కిద్దామని చెప్పగా, మండిపడతాడాయన. తన మామయ్యను తనకు కాకుండా చేసింది రత్నమ్మేనని తెలుసుకున్న గీతిక ఆమెను నిలదీసి అడుగగా, గీతికను కొట్టి, గదిలో బంధించుతుంది. జిడ్డు కృష్ణమూర్తి ప్రసంగాల ప్రభావంతో చరణ్ పూర్తిగా మారిపోతాడు. సంజయ్, చంద్రికల పెళ్ళి జరిగిపోతుంది. గీతిక టైలరింగ్ స్కూల్లో చేరి కుట్లు, కటింగ్‌లూ శ్రద్ధగా నేర్చుకొంటుంటుంది. చంద్రిక బారసాల వేడుకలకు ఇంట్లో వాళ్ళందరూ వెళ్ళగా, ఆ సమయంలో గీతిక చరణ్‌లు సన్నిహితులవుతారు.



నీకు సంబంధాలు చూడడానికి! అన్నీవుంటేనే కుదరటంలేదు మొహానికి! ఇంక ఇట్లాంటివి కూడా తోడైతే మాతరం కాదు తల్లీ నీకు పెళ్లి చెయ్యడం. పోనీ చీటీ పంపించాడుగా ఆయన్నే అడుగు చేసుకుంటాడేమో! మాకూ బెడద వదులుతుంది. అంతేకానీ, ఇట్లాంటి పనులు మాత్రం చెయ్యద్దు. మీనాన్న పరువు పోతుంది, తెలిసిందా?." గీతిక మాట్లాడడానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చెరచెరా లోపలికి వెళ్లిపోయింది రత్తమ్మ

బేలపడిన మనసుని తమాయించుకుంటూ ఒక్క క్షణం ఆవిడ వెళ్లిన వైపే చూసి, ఉత్తరం తెరిచింది గీతిక.

ఒక పది రోజులుగా ఎంతప్రయత్నించినా చరణ్‌ని కలుసుకోలేక పోయింది గీతిక. అందుకే ఈ చీటీ. గీతిక కనబడితే చీటీ అవసరమే వుండేది కాదు. తను కృష్ణమూర్తిగారి టాక్స్ వినడానికి మద్రాసు వెళ్తున్నాననీ, గీతిక వస్తుందేమోనని అడుగుతున్నానని, వస్తే తన స్నేహితుడింట్లోనే ఆమెకు కూడా బస ఏర్పాటు చేస్తాననీ, ఈ సారి శృతి, కృతులను గూడా తనతో తీసుకు వెడుతున్నాననీ రాశాడు ఆ చీటీలో.

అది చదువుకున్న గీతికలో ఎన్నో ఆలోచనలు. దీనికెన్ని అపార్థాలు తీసిందీవిడ ? తనకేవిధంగానూ ఆనందం వుండకూడదా ? తను వీళ్ల చాకిరీకే అంకితమై పోవాలా? తనకి కావల్సిన మామయ్యని కాకుండాచేశారు. పెళ్ళి సంబంధాలు కలలో గూడా చూడరు, వీళ్ళు. పైకి అంతా నాటకం! పెద్దపిల్లని ఇంట్లో పెట్టుకుని, రెండోదానికి పెళ్లి చేస్తే పరువు పోలేదా? ఎందుకు పోలేదు? అయినా వీళ్ల పరువు వుంటేఏం? పోతేఏం? తనిట్లాగే పడుంటే పరువు బాగా నిలుస్తుందన్నమాట! అయినా తను చేసిదేం పరువు తక్కువ పనా? కాని- కాని రేపు తను చరణ్‌తో వూరికి వెళ్తే- పిల్లలు వెంట వున్నాసరే— తనికింక ఈ ఇంట్లో స్థానం వుండదు. ఉన్నా వీళ్ల సూటిపోటీ మాటలు తను భరించలేదు తనలో మచ్చుకైనా లేని ఆలోచనలను రేకెత్తిస్తున్నారు! లేనిసంబంధం అంటగడుతున్నారు! ఛీ ! ఇదేనా— ఇన్నాళ్ళూ తను వీళ్ళకి చేసిన దానికి కృతజ్ఞత? ప్రతిఫలం ఇదేనా? ఈ సందర్భంలో తను వెళక పోవడమే మంచిదేమో? ఏ గొడవలూ వుండవింక! ఆలోచిస్తూనే వుంది గీతిక- ఎటూ తోచడంలేదు.

* * *

చరణ్ పల్లవితో గడిపిన తన మొదటి జీవితాన్ని తలుచుకుంటూ స్వప్నావస్థలో వున్నాడు శృతీ, కృతీ డాబాపైన గాలిపటం ఎగరేస్తూ ఆటలో వున్నారు.

"ఎవరది— రండి గీతికా!" లేచాడు చరణ్.

"కూచోండి."

కూచుంది మౌనంగా.

ఎంతసేపు గడచినా ఏమీ మాట్లాడలేదు. మౌనంగా కూచోడానికి ఇక్కడకు వచ్చిందా? తనతో ఏదో చెప్పడానికి సందేహిస్తోందా ? ఏమైనా సంభాషణ తనే మొదలు పెట్టాలి.

"మా స్నేహితుడికి రాయమంటారా ? మీక్కూడా ఎకామిడేషన్ ఫిక్స్ చెయ్యమని?"

"క్షమించండి. నేను రాలేను. అది చెప్పడానికే వచ్చాను. నే నిక్కడ ఆజన్మాంత ఖైదీని. వీళ్ల చేతుల్లో బానిసని. నాకు విముక్తి లేదు ఈ జన్మకి నాకు విముక్తి లేదు. ఏ విధంగానూ లేదు..." రెండు చేతులతో ముఖం కప్పుకుంది.

ఎన్నాళ్ళగానో వున్న మనసులోని ఆవేదన పొంగి పొర్లింది. పరాయి మగవాడి ముందు అట్లా బయట పడ కూడదని, ఎంత నిగ్రహించుకున్నా సాధ్యం కాలేదు. ఆశ్చర్యంగా చూస్తున్నాడు చరణ్. ఏం మాట్లాడాలో, ఏ విధంగా ఓదార్చాలో, అసలు ఓదార్చాలో లేదో కూడా తెలియకుండా పోయింది అతడికి.

"ఒక్కొక్కసారి అనిపిస్తుంది, నేనెందుకు

నెస్టమ్ శిశువు జీర్ణానికి మంచిది




మీ పాపకు 4 నెలలు వచ్చినప్పటి నుంచి నెస్టమ్ బేబి సిరియల్ రైస్ ఇవ్వండి. ఇందులో 11 విటమిన్లు, ఐరను సమృద్ధిగా ఉన్నాయి.

బియ్యం నుంచి తయారయిన సిరియల్ జీర్ణం చేసుకోడానికి సులభమయినది.


నెస్టమ్ ప్రయోజనాలు అనేకం

పాలతో నెస్టమ్ ఇవ్వడం ప్రారంభించండి. పాప పెరుగుతూ వుండే, ఆహారంలో నెస్టమ్ ఉడకబెట్టిన పండ్లు, పండిన మరియు మెత్తగా చేసిన కాయగూరలు, మిశ్రాలతో పలురకాలుగా ప్రవేశపెట్టండి.




నెస్టమ్®
బేబి సిరియల్
రైస్


తయారు చేయడం సులభం



ముందుగ మరిగిన చల్లని పాలు పోయండి



నెస్టమ్ చేర్చండి కలపండి



తినిపించుటకు తయారు



SAA/FSL/N/1863 TEL

రాగలహరి

వీళ్ళకి చాకిరీ చెయ్యాలి? నా బతుకిట్లాగే ఎందుకు అంతమవ్వాలి? వీళ్ళకి బందీగా నే నెందుకుండాలి? నేనే నేరం చేశానని నాకీ శిక్ష? నాకు ఇష్టాలు, అయిష్టాలు లేకుండా ఎన్నాళ్ళీ బతుకు బ్రతకగలను? ఏదన్నా మార్గం వెతుక్కొని ఆ ఇంటి నించీ పారిపోవాలని! కానీ... కానీ... నాకు మార్గాలు కనపడడం లేదు. చూపించేవాళ్ళూ లేరు. నాకై నేనే ఏ మార్గమన్నా వెతుక్కుందామన్నా, ఏది సరయిన మార్గమో తెలియాలి గదా? ప్లీజ్... ఈ సమయంలో నాకో సహాయం చెయ్యగలరా?" విచ్చిబడ్డ కళ్ళని పైకెత్తి అతడికేసి చూస్తూ అడిగింది గీతిక.

ఆమె చెప్పేది శ్రద్ధగా వింటున్నాడు చరణ్. ఆమెను అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు.


"తప్పకుండాచేస్తాను,చెప్పండి" అన్నాడు. అతడి మనసులో అనేకమైన ఆలోచనలు!


"నే నిప్పుడు మీతో వచ్చానంటే, మా వాళ్ళు తిరిగి ఇంట్లోకి రానివ్వరు. ఒకవేళ రానిచ్చినా, ఇంక నాకు చిత్రవధే గతి. మాటలతో మనసుని తూట్లు పడేట్లు చేస్తారు. అది నేనింక ఏ మాత్రమూ భరించలేను. ఇవన్నీ అట్లా వుంచండి ఇంక నాకా ఇంట్లో వుండడం ఇష్టంలేదు. నేను చేసుకోవలసిన మామయ్యని నాకు కాకుండా చేశారు. ఆ మామయ్య— ఆ ఇంట్లో చంద్రికతో వుంటే నేను భరించలేను. నాకు, మామయ్యకీ అడ్డుగా వచ్చిన చంద్రిక పిల్లలకు సేవచేస్తూ జీవితాన్ని అసలు గడపలేను. కాబట్టి— కాబట్టి నేను మీతో కలిసి మెడ్రాసు వచ్చేస్తాను. నాకు ఏదన్నా దారి చూపించి పుణ్యం కట్టుకోండి. ఏదన్నా ఉపాధి కల్పించండి. చిన్న ఉద్యోగం చూసి పెట్టండి. లేదా— లేదా— ఏదన్నా 'వుమెన్స్ వెల్‌ఫేర్ సెంటర్లో' చేర్పించండి. నేనుమళ్ళీ ఇంటికి రాదల్చుకోలేదు." దృఢంగా, స్థిరంగా చెప్పింది గీతిక.


చాలా గట్టి నిశ్చయంతోనే ఉందనిపించింది. కొంతసేపయ్యాక నెమ్మదిగా అన్నాడు చరణ్— "మీరు తొందర పడకండి. నేను ఎకామిడేషన్ బుక్ చెయ్యమని రాస్తాను—మా ఫ్రెండ్‌కి. ఇంకా వారం పైన టైముంది.

(44 వ పేజీ చూడండి)

(గత సంచిక తరువాయి)











[ఇంకా ఉంది]

సీరియల్

రాగబంధితాత్మలు

వేమకోటి సీతారామశాస్త్రి

(గత సంచిక తరువాయి)

"అబ్బే! నిన్నల్లా యేం తోచలేదండి మీటింగులో వున్నానన్న మాటేగాని మనస్సంతా ఇక్కడే వుందనుకోండి" అన్నాడు శివకుమార్ నీరజని ఓరగా చూస్తూ

"అవును మరి, తమ బాధ్యతలు అలాంటివి" అంది నీరజ ఆ సమాధానంతో శివకుమార్ ఉబ్బి తబ్బిబ్బయిపోయాడు

"నిజానికి నిన్న మీకు కూడా ఏం తోచలేదనుకుంటాను" పెద్ద సైకాలజిస్టులా అన్నాడు శివకుమార్ నీరజ సమాధానం చెప్పకుండా పైపు చేసుకుంటోంది మౌనం అర్ధాంగీకారంగా తీసుకున్నాడు శివకుమార్

ఇంతలో రాంబాబు లోపలకు అడుగుపెట్టి కుమార్కు నమస్కరించాడు అప్లికేషన్ ఇచ్చాడు చదువుకున్న శివకుమార్ ముందిచ్చాడు, "అడ్వాన్సులు యివ్వడానికి, ధర్మాలు చెయ్యడానికి, అప్పులివ్వడానికి కాదయ్యా కంపెనీలు వుండేవి ఇప్పుడు లాభంలేదు ఇంకోసారి చూస్తాను వెళ్ళొచ్చు" అన్నాడు శివకుమార్ రాంబాబు ఏదో చెప్పబోయాడు

"చెప్పకయ్యా మరి కట్టుకథలు పిట్టకథలు" అని గద్దిస్తే చేసేదిలేక నెమ్మదిగిరి పోయాడు ఇదంతా గమనించింది నీరజ తన సీట్లోంచే

సాయంకాలం నాలుగు గంటల టైములో నీరజ కుమార్ టేబిల్ దగ్గరకు వచ్చింది

"యేం కావాలి నీరజగారూ కూర్చోండి" అన్నాడు శివకుమార్ అతని విశాలమైన పాలభాగం మీద ఫ్యాన్ గాలికి ముంగురులు నాట్యమాడుతున్నాయి

"యేంలేదు కొంచెం డబ్బు కావాలి ఎడ్వాన్స్ పెడదామని"

"నో యస్ చెప్పకుండా పెట్టండి ఆ! బైదిబై మీకెంత కావాలో చెప్పండి, నేను యిస్తాను తరువాత చూసుకుందాం" అన్నాడు

"అక్కర్లేదండీ! అడ్వాన్సు సేంక్షన్ చేయండి చాలు" అంది

"నో నో మొగమాటపడకండి ఏమైనా అవసరాలు వుంటాయి తర్వాత తీర్చుదురు గానీ తాపీగా" అన్నాడు, వందరూపాయలు నీరజ చేతికిస్తూ తీసుకోక తప్పిందికాదు నీరజకు ఎప్పుడు సాయంకాలం అవుతుందా, ఎప్పుడు వదలుతుందా ఎప్పుడు రాంబాబుకు డబ్బు యిద్దామా అన్న క్షణం కోసం ఎదురు చూస్తున్న నీరజకు పానకంలో పుడకలాగ శివకుమార్ దాపురించాడు

"ఇవాళ క్రొత్త యింగ్లీషు పిక్చరు రెండు టిక్కెట్లు రిజర్వు చేయించాను. మీరు తప్పకుండా రావాలి" సౌజన్యత ఉట్టిపడే స్వరంతో అన్నాడు

"లేదండీ! రాలేను క్షమించండి నాకు వేరే పనుంది" అంది

"అయితే నేను కాన్సిల్ చేయించుకుంటాను మీకు తీరికైన రోజునే వెళదాం" అన్నాడు

"ఇదెక్కడి పిల్లి బ్రహ్మహత్యరా బాబూ" అనుకుంది నీరజ.

యిద్దరూ కారులో బయలుదేరారు దారిలో ఇంటిదగ్గర ఆగారు నీరజ టాయిలెట్ అవుతోంది ఈ మధ్యలో వెనకాతల పాలపిట్టరంగు నైలాన్ చీర ప్యాకెట్తో కుమార్ ప్రత్యక్షం

"మీకు ప్రజంటేషన్గా యిద్దామని ఎప్పుడో కొన్నాను మీరు యీ చీర కట్టుకుంటే బావుంటుంది నీరజా" అన్నాడు

నీరజ గతుక్కుమంది. వ్యవహారం ఒక్కొక్క మెట్టు పైకి వస్తోందని గ్రహించింది. మనిషి మంచివాడేమో! మనస్సు శంకించింది సంకట స్థితిలో పడింది అతని ఫుల్సూటునుంచి గదంతా సెంటు వాసనలు మత్తుగా అలుముకుంటున్నాయి అలాంటి వ్యక్తితో తను నేత చీరలో వెళితే ఏం బాగుంటుంది? అని ఆలోచించింది అందువలన చీర తీసుకోవడమే మంచిదనుకుంది

ఆ చీర కట్టుకుని బయటకు వచ్చిన నీరజను తదేకంగా చూస్తున్నాడు కుమార్ చారడేసి కన్నులతో, మిలమిలా మెరిసిపోతున్న అవయవ సౌష్ఠవంతో, గడ్డంమీది పుట్టుమచ్చతో, ఖరీదైన చీరలో ప్రకాశిస్తోంది నీరజ

"యేంటలా చూస్తారు? సినిమాకు టైమయిపోవటంలా?" అని మృదువుగా మందలించింది, కుమార్ని. అప్పటికిగాని వాస్తవ ప్రపంచంలోకి రాలేదు, శివకుమార్

ఇంగ్లీషు సినిమాలంటే తలకాయ నొప్పి నీరజకి అయినా తప్పిందికాదు సినిమాలో అప్రయత్నంగానే తనవేపు వంగి ఏదో చెబుతున్న శివకుమార్ ఊపిరి వెచ్చదనం తన బుగ్గల్లో నుండి ఆవిర్లు లేపించింది ఒకటి, రెండుసార్లు భుజం మీద చెయ్యివేశాడు నీరజ మృదువుగా తీసేసింది "సారీ" అన్నాడు శివకుమార్

ఇంటర్వెల్లో కూల్డ్రింకులు తాగుతున్న తమని చూసి వెనకనున్న వాళ్ళు 'ఎంత చక్కని జంట'నుకోవడం వినబడింది నీరజకు శివకుమార్ స్నేహితుడు కాబోలు విష్ చేస్తూ "హల్లో కుమార్! ఫామిలీతో వచ్చావా?" అనడిగాడు శివకుమార్ చిరునవ్వు 'నవ్వేశాడు, నీరజ కళ్ళల్లోకి చిత్రంగా చూస్తూ నీరజ సిగ్గుపడిపోయింది

సినిమా వదిలేశారు "యీకివాళ మా ఇంట్లో డిన్నర్" అన్నాడు శివకుమార్, కారు స్టార్టు చేస్తూ గతుక్కుమంది, నీరజ కారు సాఫీగా నల్లని 'సిమ్మెంటు రోడ్డు' మీద, ఫ్లోరోసెంటు దీపాల కాంతిలో కుబుసం విడిచిన నాగులా జారిపోతోంది చల్లని మలయానిలం దానిమధ్య వెలుగుమీద చీకటిలా ఆకాశంలో నక్షత్రాలు మినుకు మినుకు మంటున్నాయ్

"ఇవాళ మా స్నేహితురాలు భోజనానికి పిలిచింది ఇక్కడ ఆపండి కారు" అంది శివకుమార్తో కారు పొక్క కుదుపుతో ఆగిపోయింది, ఒక సిల్కు ఎంపోరియం దగ్గర

"క్షమించండి" అంది కారు తలుపు మూస్తూ

"డజన్ట్ మేటర్ మీ స్నేహితురాలిని డిసెప్పాయింట్ చేయవద్దు యింకోసారి" అంటూ కారు స్టార్టుచేశాడు ఆశనుండి నిరాశకు సాగిపోతున్న కారును చూసి నవ్వుకుంది, గొప్ప అబద్ధం ఆడి తప్పించుకున్నందుకు నీరజ

* * *

"నిన్న సినిమాకెళ్ళావా నీరజా?" అంది లలిత గదిలోకి వస్తూ

"లైఫ్" మేగజైనులో కుటుంబ వ్యవస్థమీద దీర్ఘమైన వ్యాసం చదువుతున్న నీరజ తలెత్తి చూసింది హాయిగా నవ్వింది

"అవును లలితా! తప్పనిసరి అయిపోయింది అదేదో ఇంగ్లీషు సినిమా" అంది కొంచెం అసహ్యంగా

"నీకో ఆశ్చర్యమైన విషయం చెప్పనా?" అంది లలిత, కళ్ళు పెద్దవిచేస్తూ ఏమిటన్నట్టుగా చూసింది నీరజ

"ప్రఖ్యాత రచయిత 'బాబు' ఈ వూళ్ళోనే వున్నారు నేను పత్రికకు ఉత్తరం రాస్తే వారు ఎడ్రస్ యిచ్చారు వచ్చేటప్పుడు ఆఫీసులో మర్చిపోయాను రేపాదివారం వెళ్దాం" అంది ఎంతో సంతోషంతో.

నీరజకు ఆశ్చర్యం వేసింది. 'బాబు' నవలలెన్నో చదివింది అతని పాత్రలన్నీ సజీవ శిల్పాలు వాటిచేత మాట్లాడిస్తాడు. బాధలనుభవింపజేస్తాడు యేమిటో జీవితం అని ఆలోచన కలిగిస్తాడు సంఘర్షణ సౌమ్యంగా వుంటుంది ఏదో మలుపులో సందేశాన్ని అందజేస్తాడు జీవితానికి, బ్రతుక్కి వున్న తేడాన్ని విడమర్చి చెబుతాడు. అంతేగాని గాలిలో మేడలు కట్టి రాయడు కలకాలం మనస్సులో ఆక్రోశించే కథానికల్ని రాస్తాడు ఈ మధ్యనే తను లలితా 'సహభాగిని' అనే కథానిక మీద చర్చించి.

జరిగిన కథ-1 : ఆ ఆఫీస్లో క్రొత్తగా స్టెనో కమ్ క్లర్కుగా జాయిన్ అవుతుంది మిస్ నీరజ. ఆ ఆఫీస్ మేనేజర్ శివకుమార్ ఆమెపై ఒక ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తుంటాడు ఆ ఆఫీస్లోనే గుమాస్తాగిరీ చేస్తున్న రాంబాబు దయనీయమైన పరిస్థితిని చూసిన నీరజ అతనికి ఆర్థిక సహాయం చేస్తుంది ఓనాడు బస్సులో పరిచయమైన లలిత ఇంట్లో ఓ రూములో వుంటుంటుంది నీరజ

కున్నారు ''తప్పకుండా వెళ్దాం'' అంది ఉత్సాహంగా, ఆఫీసుకు బయల్దేరబోతూ.

''అదేమిటే అప్పుడే బయల్దేరావు యింకా రెండుగంటలు టైముందిగా'' అంది లలిత, డ్రాయింగురూములో కూర్చుంటూ

''కొంతపని వుంది అలా బజారువేపు వెళ్లి వస్తాను.'' అంది నీరజ మెట్లు దిగుతూ లలిత కర్థంగాలేదు.

రాంబాబు యింటికి నీరజ చేరుకునేసరికి ఏదో రాసుకుంటున్నాడు తీవ్రంగా నీరజను చూస్తూ లేచాడు ''రండి...రండి'' అంటూ.

ముసలాయన మంచంమీద పడుకున్నాడు, నీరసంగా. లోపల పార్వతమ్మగారు పొయ్యిదగ్గర కూర్చుంది కూర తరుగుతూ.

''మీ నాన్నగారికి ఎలా వుంది ? తగ్గిందా ? ఏమన్నారు ?'' అనడిగింది.

''డాక్టరుగారు ఇవాళ ఉదయం వచ్చారు. ప్రాణాపాయమేమీ లేదన్నారు'' అన్నాడు రాంబాబు ఆమెకు కుర్చీ చూపిస్తూ.

''యెవరు నాయనా ఆ వచ్చింది ?'' అని పిలిచింది పార్వతమ్మ కొడుకుని. అతను సమాధానం చెప్పేలోగానే నీరజ వంటింట్లోకి వెళ్లింది.

''నేనండీ నీరజని'' అంది ప్రక్కగా పీట వేసుకుని.

పార్వతమ్మగారు దొండకాయలు తరుగుతున్నది. వేలు కోసుకుందేమో, బొటన వ్రేలుకు తడిగుడ్డ చుట్టుకుంది. భుజంమీద చిరిగిన చీర వార్థక్యాన్ని, ఉడిగిన సత్యాలను కప్పలేకపోతున్నది నుదుట ''కాసీ'' అంత కుంకుమ బొట్టు మెరిసి పోతున్నది. అంధకారమైన కంటిపాపలో అంతకన్న చిక్కని ఆవేదన, బాధ దొండకాయ తరగడం ఆపేసింది

''నీకు నూరేళ్ల వయస్సు అమ్మా నీ కోసం ఇప్పుడే అనుకొంటున్నాను నీవు వచ్చేవు నీ దయ వల్ల నా మాంగల్యం, పసుపూ, కుంకుమా నిలిచాయి'' అందామె గాద్గదికంగా

నీరజ మనస్సు ద్రవించింది జీవన న్యాయం అంటే ఇదేనేమో అనుకుంది

''నాదేముందండీ! అంతా పైవాడి లీల



ఇంతకీ ఏం వండుతున్నారు'' అంది మాట మార్చడానికి ప్రయత్నిస్తూ. పార్వతమ్మగారు నవ్వింది.

''నేను వండటమేమిటమ్మా. వాడు వండేశాడు కూరకు ముక్కలు తరుగుతున్నాను. ఇవాళ కొంచెం ఆలస్యం అయిపోయింది. ఉదయం నుండీ అప్పుల వాళ్లు వాడి ప్రాణాన్ని తీసేసారు. అమ్మా వాడింకా ఆఫీసుకు వెళ్లడానికి ఎంత టైముంది'' అంది గొంతు తగ్గించి మెల్లగా.

''ఇంకా ఏమైనా మిగిలిందా? నేను తరగనా? ఇంకా చాలా వున్నాయి'' అంది నీరజ వుత్సాహంగా

''నీ కెందుకమ్మా ఆ శ్రమ'' అంది పార్వతమ్మ నీరజ వినలేదు కత్తిపీట ముందుకు తీసుకుంది పార్వతమ్మగారు చెయ్యి తుడుచుకుంటూ -- ''తల్లీ! నీలాగే మా పెద్దమ్మాయి నా దగ్గిర కూర్చుని

రా గ బం ధి తు లు

కూరలు తరిగేది. సంబంధం నిశ్చయం చేసుకుందా మనేసరికి మృత్యుదేవత హఠాత్తుగా తీసుకెళ్లి పోయింది'' అంది పార్వతమ్మ, చనిపోయిన కూతుర్ని తలచుకుంటూ

ఆమె చెబుతున్న మాటలను వింటూ, కూర తరగడం తెలియక నానా అవస్థలు పడుతోంది నీరజ.

బయట ఇంటిగల యజమానితో మాట్లాడి లోపలకు వచ్చిన రాంబాబుకు కన్పించిన యీ దృశ్యం చూసి ఆశ్చర్య చకితుడైనాడు.

పెళ్లికూతురిలా పీటమీద కూర్చుని కూర తరగుతున్నది నీరజ. విడువైన బారుజడ ముందుకు పడి నేలమీద జారాడుతున్నది. తలలో ఎర్రగులాబీలు ప్రక్కకు వొరిగి మరీ అందంగా కన్పిస్తోంది నీరజ.

"అదిగాదమ్మా! నీది మరీ చాదస్తం. వారికి కత్తిపీట అప్పగించటం యేం బాగులేదు." అతని తల్లిమీద విసుక్కొన్నాడు. పార్వతమ్మ సమాధానం చెప్పబోయేలోగా —

"బావుంది. వారినేమీ అనకండి. నేనే కావాలని తీసుకొని తరుగుతున్నాను." అంది నీరజ అతని కళ్లల్లోకి చూస్తూ. అతను వంటింటి గుమ్మానికి ఆనుకొని నిలబడ్డాడు. బయట మువలాయన మూలుగుతూన్న శబ్దమైతే వెనుతిరిగాడు. నీరజ కూడా అతని వెనుకనే వెళ్లింది. రాంబాబు ఆయనకు మందు ఇచ్చాడు.

"ఇదిగో వందరూపాయలు వుంచండి. నిన్ననే యిద్దామనుకున్నాను. టైము చిక్కింది కాదు" అంది.

"నిన్న యిచ్చింది ఉంగండీ. ఇప్పుడు డబ్బు అవసరమేమీ లేదండీ" అన్నాడు.

"భలేవారే. మీకు అవసరం చెప్పి వస్తుందా! వుంచండి. తర్వాత చూసుకొందాం." అంది అతని చేతిలో పెడుతూ.

ఇద్దరి మధ్యా క్షణం నిశ్శబ్దం తాండవించింది.

"మీరివాళ ఆఫీసుకు శలవా?"

"లేదండీ వచ్చేస్తాను. బోలెడంత పని వుంది. కొంపలు మునిగిపోతాయి. రాకపోతే వుద్యోగం పోయే ప్రమాదం వుంది" అన్నాడు. వికృతంగా పెరిగిన గెడ్డం మధ్య అతని వదనంలో వొక వింత కాంతి ప్రస్ఫుటిస్తున్నది. నీరజ నవ్వింది, అతనిభయానికి. వంటింట్లోకి వెళ్లి "వస్తానండీ. ఆఫీసుకు టైమయింది" అని పార్వతమ్మగారితో చెప్పింది.

"అదేమిటమ్మా! భోజనం చేసి వెళ్లమ్మా" అంది పార్వతమ్మగారు బ్రతిమాలే ధోరణిలో.

"ఇపుడు కాదులెండి. మరోసారి" అంటూ, రాంబాబుకు కళ్లతోనే చెప్పింది వస్తానని.

*   *   *

కారు బ్రిడ్జి ప్రక్కగా ఆగింది శివకుమార్, నీరజ దిగారు ఆకాశం సాయంకాలాన్ని అందంగా అలంకరించుకొంటున్నది. బారులు తీరిన కొంగలు నిశ్చితంగా గూటిముఖం పట్టాయి. యేట్లో నీరు సెలయేరులా సన్నగా నవ్వుతూ సాయం సంధ్యలో వెండిలా మెరిసిపోతోంది. ఇద్దరూ నడుస్తున్నారు మౌనంగా. సాయంకాలం ఐదు గంటలకు ఆఫీసు నుండి బయలుదేరబోతుంటే నీరజని శివకుమార్ పిలిచాడు. ఎందుకో అనుకొని వెళ్లింది.

"మిస్ నీరజా! ఒక కోరిక..." అన్నాడు ప్రాధేయపడుతూ.

ఏమిటంటూనే ఆశ్చర్యంగా కళ్లు పెద్దవిచేసి చూసింది.

"ఈ రోజు నా పుట్టినరోజు. మీ రొక్కరే గెస్టు..." అన్నాడామెవేపు చూస్తూ.

"వెరీ హేపీ న్యూస్, మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే" అంది అతన్ని అభినందిస్తూ.

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొ నడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి- హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటిం చిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కాని—తప్పని సరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివ రంగా వ్రాయండే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాల బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడ 8 వారాలలోగా మా మీద ఉత్తరాల వాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్లు, కవర్ పై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగు తుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పద్మ' వారికి తప్ప తతిమ్మా అందరికి; అవి పద్మ "ప్రతు"లను— కాల క్రమంలో వాటి పారిలోపికాలను సంపుటాలు కాపీలు టపాలోపోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

''థాంక్యూ! అందువలననే మిమ్మల్ని రమ్మంటున్నాను'' అన్నాడు శివకుమార్

ఇద్దరూ కార్లో యెక్కారు బృందావన్‌లో కాఫీత్రాగి నీరజ ఒక పుస్తకాల షాప్ దగ్గర ఆపమంటే ఆపాడు ''గీతాంజలి'' కొని ప్రజంటేషన్ చేసింది. ''విత్ బెస్ట్ విషెస్'' అన్న పదం చూసి ''ఉత్త బెస్ట్ విషెస్ యేనా'' అన్నాడు, చిలిపిగా నవ్వుతూ. 'బెస్ట్ కిసెస్' అంటే యెంత బాగుండును—అని మనస్సులో అనుకున్నాడు

తర్వాత కారు స్టార్టు అయి బ్రిడ్జి దగ్గర ఆగింది నడవలేక దూరంగా ఇసుకలో కూలబడ్డారు ఇద్దరు.

''నీరజా '' అన్నాడు గద్గదమైన స్వరంతో

నీరజ తల వొంచుకుని, ముసురుకుంటున్న చీకటిలో ఇసుకలో పిచ్చిగీతలు గీస్తోంది.

''మిమ్మల్ని ప్రేమిస్తున్నాను నీరజా'' అన్నాడు రెండు గజాలు దగ్గరగా జరిగి.

నీరజేం ఆశ్చర్యపోలేదు. ఇలాంటి సంఘటనలు సినిమాల్లోనూ, కథల్లోనూ చాలా చూసింది, చదివింది. స్త్రీ పురుషులు ఒకే వయస్సువారు ఏకాంత సమయంలో పరస్పర ఆకర్షితులవడం సహజం.

''నిజంగానా ?'' అంది సిగ్గుతో బుగ్గలు ఎర్రబడుతూండగానే. మరి రెండు గజాలు దగ్గరకు జరిగాడు, ఇంకా ఆమేం చెబుతుందోనని.

''నేను చాలా పేద దాన్నండి శివకుమార్‌గారూ! ఈ ఉద్యోగం లేకపోతే నేనూ, నా తల్లీ, తండ్రీ, కాలేజీలో చదువుకొంటున్న తమ్ముడు వీళ్ళందరికీ మార్గం లేదు'' అంది

శివకుమార్ ఏం ఆశ్చర్యపోలేదు. ఆఫీసులో జాయినయిన దగ్గర్నుండీ చూస్తూనే వున్నాడు సాదా నేతచీరలే కడుతోంది అప్పుడే ఆమె ఆర్థిక స్థితి అంచనా వేసాడు.

''మాది చాలా పెద్ద కుటుంబం, నీరజా! నేనూ, మా పిన్నీ, ఆవిడ కొడుకూను. మాకు చాలా డబ్బుంది అయితే ఉద్యోగం పురుష లక్షణం కాబట్టి నేను ఇక్కడ మేనేజర్‌గా పనిచేస్తున్నాను'' అన్నాడు తన పొజిషన్ ఆమెకు చెబుతూ.

''అదిగాదు శివకుమార్‌గారూ! ఆలోచించండి మీకు అభ్యంతరాలు ఉండొచ్చు, లేకపోవచ్చు. కానీ మా అమ్మగారు, నాన్నగారు తదితరులు .వీళ్ళందరూ నా చుట్టు ఉన్నవారు. నాకుండే బాధ్యతలు నాకూ వున్నాయి మనిద్దరినీ కలియనీ రైలుపట్టాలు .'' అని యింకా చెప్పబోయింది

కుమార్ హటాత్తుగా ఆమె చేతులు పట్టుకున్నాడు. ''అలాగనకు నీరజా! నేను నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను యెవ్వరడ్డువచ్చినా నిన్ను విడువను యీ చంద్రుని సాక్షిగా'' అన్నాడు ఆవేశంగా

మృదువుగా అతని చేతుల నుండి తన చేతులు తప్పించుకొంది నీరజ.

''యివాళ అమావాస్య, చంద్రుడెక్కడున్నాడండీ!'' అంది నీరజ నవ్వుతూ. శివకుమార్ నవ్వేశాడు మళ్ళా ప్రారంభించాడు —

రాగబంధితులు

''నీ తల్లిదండ్రులకు కావలసిన డబ్బిస్తాను అంతగా అవసరమైతే మన దగ్గరే వుంచుకొందాం నీ తమ్ముడికి చదువుచెప్పిస్తాను.'' అన్నాడు శివకుమార్ లాలనగా.


నీరజ ఆనందంతో పరవశించింది క్షణంపాటు, కుమార్ విశాల హృదయానికి.

''యేం అంగీకారమేనా నీరజా ?'' అన్నాడు కుమార్

ఆ క్షణంలో చల్లని యిసుకలో, ఉద్రేకంతో కొట్టుకొంటున్న అతని గుండెల చప్పుడు ఆమెకు వినబడింది. హటాత్తుగా తెప్పరిల్లి బలవంతంగా అతనిని విడిపించుకుంది నీరజ.

''కుమార్‌గారూ! అప్పుడేకాదు, నన్ను కాస్త ఆలోచించుకోనివ్వండి. తర్వాత చెబుతాను'' అంది నీరజ వివశత్వంతో.

''యేమిటాలోచించి చెప్తావు నీరజా నాకూ ధనముంది, అంతస్తుంది, హోదావుంది కావాలంటే లక్షాధికారులు నాకు పిల్లనిస్తామని వస్తారు వాటి నన్నిటిని తృణప్రాయంగా త్యజించి నీ కోసం తపించి



పోతున్నాను. నిన్ను మనసారా ప్రేమించాను నన్ను కాదనకు నీరజా'' ప్రాధేయపడుతున్న కుమార్‌ని చూస్తే నీరజకు నవ్వొచ్చింది, జాలేసింది

''పదండి పోదాం, నాకొంచం టైమివ్వండి'' అంది యిసకలోనుండి లేస్తూ

కుమార్ నిరుత్తరుడయ్యాడు అతని ఆశ ఫలించలేదు. కోరిక తీరలేదు అసంతృప్తి ఎడి లేచాడు కారు స్టార్ట్ చేశాడు. ముందు వెలుగు, కార్లో చీకటి, చీకటిమధ్య మౌనం రాజ్యంచేస్తోంది కారు మన్ను తిన్న పాములా ముందుకు పోతోంది

ఎవరి ఆలోచనల వలనుండి యెవ్వరూ తప్పించుకోలేకపోతున్నారు

కారు సిల్కు ఎంపోరియం దగ్గర ఆగింది కార్లో లైటు వెలుతురులో నీరజ అతనిని చూస్తూ, ''క్షమించండి మిమ్మల్ని నొప్పించాను'' అంది, లేని చిరునవ్వును పెదాలకు అంటించుకొని.

''డజన్ట్ మేడమ్. టేక్ యువర్ ఓన్ టైమ్ గుడ్‌నైట్'' అన్నాడు కారు గేర్ ఛేంజి చేస్తూ శివకుమార్

సిల్కు ఎంపోరియం ప్రక్కనే పెద్ద స్టాల్ ఏవైనా పుస్తకాలు కొనుక్కుందామని లోపలకెళ్ళింది ఆశ్చర్యం రాంబాబు లోపల పుస్తకం చూస్తున్నాడు నీరజను చూసి నవ్వుతూ విష్ చేసాడు, పుస్తకం మూసి

''అరె మీరిక్కడకు వచ్చారా!'' అన్నాడు. ఏదో మాట్లాడాలిగా మరి.

''ఏం రాకూడదా ?'' అంది నీరజ కొంటెగా నవ్వుతూ రాంబాబు తడబడ్డాడు

''అవునూ ఏమిటా పుస్తకం'' అంది అతని చేతిలో పుస్తకం చనువుగా తీసుకుంటూ

''నెవిల్ షూట్ నవల ఏ టౌన్ లైక్ ఎలిస్. చాలా బాగుంటుంది చదువుతారా ?'' అడిగాడు.

''ఏం కొనిస్తారా ?'' అంది నీరజ అతని కళ్ళల్లోకి చూస్తూ

''ఓ విత్ ప్లెజర్'' అంటూ కొనిచ్చాడా పుస్తకాన్ని రాంబాబు.

పుస్తకం తీసుకుంటూ ''అంత బాగుంటుందా'' అనడిగింది

''చూడండీ! ఈ బాగూ అన్న పదానికి అర్థం చెప్పలేమండీ మానవత్వం చుట్టూ అల్లబడ్డ ఏ కథయినా, ఏ నవలయినా ఆర్ద్రత, కరుణగల సాహిత్య పిపాసులకు తప్పక నచ్చేతీరాలి''

''అవిలేని వాళ్ళకు నచ్చదంటారా ?'' చెంకి ప్రశ్న

''అదికాదు నా ఉద్దేశ్యం ప్రతివ్యక్తీ జీవితాన్ని వొక్కొక్క దృక్పథంలో ఆలోచిస్తాడు అలాంటప్పుడు అభిరుచులు వేరు అలాంటప్పుడు మొత్తం నవల నచ్చకపోవచ్చు సింపతీ యేర్పడవచ్చు ఇలాంటివి ఎన్నో వుంటాయి.''

''అలాంటప్పుడు ఉత్తమ నవలని కానీ, ఉత్తమ కథానిక అనిగాని యెలా నిర్ణయించడమ్ము.''

''ఏదైనా కాలమాన పరిస్థితులనుబట్టే వుంటుంది. కాలానుగుణంగా సమస్యలు చిత్రించుకుపోతున్న సాహిత్యం ఆయా కాలాల్లో ఆదరింపబడి అదృశ్యమైపోతుంది కొన్ని తరాలుగా, దశాబ్దాలుగా నిలబడకపోవచ్చు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను దృష్టిలో వుంచుకుని మానవ సమాజ మనస్తత్వాలు, అవి ఎదుర్కొనే సమస్యలు, యథాతథంగా చిత్రిస్తే ప్రజలు కొంతవరకు దానిని ఆదరించగలరు.''

''యిన్ని చెబుతున్నారు కొంపదీసి మీరు రచయితలు కారు కదా ?'' అంది

''ఏ కొంపదీయకుండా రచయితని కాకూడదా?'' అన్నాడు అతనిలో సెన్స్ ఆఫ్ హ్యూమర్‌కు ఆమె నవ్వేసింది ఇద్దరూ మెట్లు దిగారు

నాగుపామును చూసినట్లుగా ఫీలయింది నీరజ, కుమార్ చాక్లెట్ రంగు కారు సిల్కు ఎంపోరియం వద్ద వుండటం చూసి. ఎంపోరియంలోకి ట్వీడ్ షూట్‌లో ఒక స్త్రీ వెంట కుమార్ లోనికి వెళుతున్నాడు నీరజకేం బోధపడలేదు. ''బహుశా యింటినుండి చెల్లెలో యెవరో వచ్చివుంటారు అందువల్లనే షాపింగ్‌కు వచ్చినట్లుగా కనబడుతోంది'' అని సరిపెట్టుకుంది.

''నేను వస్తానండీ, రేపాదివారంగా, మీ యింటికి వస్తాను గుడ్‌నైట్'' అంటూ రాంబాబుతో చెప్పి రిక్షా యెక్కింది నీరజ

(ఇంకా వుంది)